

# మంచి ముసుగు

## ఇంగువ కరుణ

పాండురంగం ఓ మాస్త్ర[illegible] రచయితల స్థాయిలోకి ఈ మధ్యనే చేరాడు. అతని కథలు చదివే ఎందరో పాఠకులలో నేనూ ఒకదాన్ని. [illegible] ఈ మధ్య అతను వ్రాసిన "బాధ్యత" కథ చదివిన తరువాత అతని పట్ల, అతని రచనావిధానం పట్ల [illegible] ఏర్పడింది నాకు.

నా అభిమాన రచయితను ప్రత్యక్షంగా చూడాలని నేను కోరుకోకపోయినా, పరిస్థితులు కలిసి వచ్చి అతన్ని చూడటం, పరిచయం కలగడం కాకతాళీయంగా జరిగిపోయింది ప్రభ వలన.

ప్రభ నా చిన్ననాటి స్నేహితురాలు. తిరుపతిలో ప్రభుత్వ మహిళా కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా పని చేస్తున్న ప్రభకు హైద్రాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యి వచ్చింది. వచ్చిన నాలుగు రోజులకే మాయింటికి వచ్చింది. పది సంవత్సరాల కబుర్లన్నీ ఎప్పటికప్పుడు ఉత్తరాలలో రాస్తునే వున్నా, చాలా యేళ్ల తర్వాత కలుసుకోవడం చేత విశేషాలన్నీ విపులంగా ఏకరువు పెట్టింది.

ఇరవై తొమ్మిదేళ్ల వయసు చరదలా ఫ్రొంటిపైకొచ్చినా మనసులో,మాటల్లో చిలిపిదనం తగ్గలేదు ప్రభకి. "యింకా పెళ్లెందుకు చేసుకోలేదోయ్? నాకోసమే ఆగావా?!" అని అడిగింది నన్ను. అప్పటికి ఏదో సమాధానం చెప్పి తప్పించుకున్నానుగానీ, ప్రభ నన్ను వదలడంలేదు. నిజానికి నాకూ ప్రభంటే ప్రాణమే.

ప్రభ, వాళ్ళమ్మ శాంతాదేవి యిద్దరే వాళ్ళ కుటుంబం. ప్రభ తండ్రి ఆమె చిన్నతనంలోనే లారీ యాక్సిడెంటులో చనిపోయారు. అప్పట్నించి శాంతాదేవి గారే కూతుర్ని కొడుకులా పెంచి, పెద్ద చదువులు చెప్పించారు.

ప్రభా వాళ్లు హైద్రాబాద్‌కి వచ్చి అప్పడే రెండునెలలు గడిచిపోయాయి. ఆమె పోరుపడలేక మా అమ్మా, నాన్న, చెల్లాయి, ప్రభతో పాటు వెళ్ళి వాళ్ళ యిల్లు చూచి వచ్చారు. ఆదర్శనగర్ ఒకయింట్లో మేడ మీద రెండు గదులున్న పోర్షన్ అద్దెకు పుచ్చుకున్నారట.

ఒక రోజు తప్పని సరియై నేను కూడా ప్రభతోపాటు ఆమె యింటికి వెళ్ళాను. అదిగో అక్కడే...అదే యింట్లో.....క్రింది వాటాలో వుంటున్నారు నా అభిమాన రచయిత పాండురంగం. నిర్మొహమాటంగా నిర్మలంగా మాట్లాడే మా ప్రభకు పాండురంగం ఫ్యామిలీ బాగా సన్నిహితులయ్యారు. కాసేపు శాంతాదేవి గారితో మాట్లాడాక నన్ను క్రింది వాటాలోనికి తీసుకెళ్లింది ప్రభ.

రచయిత పాండురంగం మంచిమాటకారి. అందగాడు కాకపోయినా చూపులకు ఆకర్షణీయంగానే వుంటాడు. తన భార్యని, యిద్దరు పిల్లల్నీ పిలిచి పరిచయం చేసాడు. "మీరేం చేస్తుంటారు?" అని నన్నడిగాడు.

"యం.ఏ. సైకాలజీపూర్తి చేసాక ప్రపంచాన్ని చదువుతున్నాను" అన్నాను.

"చతురులే!.....ఉద్యోగ ప్రయత్నం గట్రా?!" అబ్బే నా ప్రయత్నలోపం లేదండీ... నాకు ఉద్యోగం యిచ్చే మహానుభావులే యింకా కన్పించక, నిరుద్యోగిలా అందరికీ నేను కనిపి

స్తున్నాను"అన్నాను. నా మాటల్లోని భావాన్ని గ్రహించిన పాండురంగం టాపిక్ మార్చేసాడు నన్ను బాధపెట్టడం యిష్టం లేక. ఆ తర్వాత మరి కొంత సేపు సాహిత్యం ...కథలు...వగైరాల గురించి సాగింది మా సంభాషణ.

పాండురంగం వద్ద సెలవు తీసుకుని, ప్రభతో కూడా చెప్పేసి యింటికి వెళ్లిపోయాను.

ఆరోజు మొదలుకొని వీలు కుదిరినప్పుడల్లా పాండురంగం గారి యింటికి వెళ్ళి ఆయనతో కాసేపు సాహితీ చర్చ జరిపేవాడిని. పాండురంగం ఎంతో ఓపికగా నా సందేహాలను చక్కటి రీతిలో నివృత్తి చేస్తుండేవాడు. మా పరిచయం స్నేహంగా మారే సమయం ఆసన్నమయ్యే తరుణంలో.... నేను పాండురంగాన్ని ఎక్కువగా గమనించడం జరిగేది. గతంలో నా స్నేహితుల వలన నా మనసుకి తగిలిన గాయాలు మరిచిపోలేదు నేను. అందుకే క్రొత్త వ్యక్తుల పరిచయాల్ని త్వరగా స్నేహంగా పెంపొందించు కోవడం లేదు. కానీ పాండురంగం ప్రవర్తన, సత్‌సంభాషణలు నన్ను ముగ్ధుణ్ణి చేసాయి. అంతేగాక మేము కలుసుకున్న ప్రతిసారీ మా చర్చలు సమాజాన్ని పట్టి పీడించే సమస్యల మీద, దురాచారాలు, అబలలు, నిస్సహాయులు, పసిపిల్లలు యిలా....ఎన్నో విషయాల గురించి కొనసాగేవి. అలా చర్చిస్తున్నప్పుడు ఆయా విషయాలకు సంబంధించి అతని వ్యక్తిగత అభిప్రాయాలను నేను తెలుసుకోవడం జరిగేది. అతని ఉన్నతమైన మనస్తత్వం నన్ను ఆశ్చర్యపరచింది. ఆదర్శాలు, నీతులు, రాతల వరకే చూసే మనుషులలో ఆచరణలో పెట్టి, అమలు జరిపే మనిషిలా కన్పించాడు పాండురంగం.

ప్రభకి చాలా సంతోషంగా వుంటోంది. పాండురంగంతో మాట్లాడే నిమిత్తం తరచుగా నేను ఆదర్శనగర్‌కి వచ్చి, ఆమె దర్శనం కూడా చేసుకుంటున్నందుకు. మాతృదేవోభవా! అని ముందుగా అన్నారు పెద్దలు. స్త్రీకి ఎంతటి గౌరవాన్ని ఆపాదించనిదే అలా అన్నారు?......స్త్రీని గౌరవించే వ్యక్తులలో తానూ ఒకడినని, అందుకే తన కథలలో కంటి ముందూ ఏ స్త్రీని అగౌరవపరచడం గానీ, కించపరచడంగానీ జరగదని...ఒకసారి మాటల సందర్భంలో పాండురంగం తన మనసులోని మాట అంటూ చెప్పాడు.

ప్రభతో నా పెళ్లి ఖాయపరిచారు మా యిరుపక్షాల పెద్దలు. నాకు ఉద్యోగం రాకుండా పెళ్లాం సంపాదనపై ఆధారపడి బ్రతికేవాడిలా నలుగుర్లో ముద్రవేయించుకునేందుకు ఎంతమాత్రం యిష్టం లేక, పెళ్లి కొంతకాలం వాయిదా వేయమన్నాను. కానీ పాండురంగంతో జరిగే చర్చలలో స్త్రీ ఔన్నత్యాన్ని గ్రహించిన నేను నాలోని యిగోని అణచివేసుకుని ప్రభని కేవలం స్త్రీగా కాక, పరిపూర్ణ వ్యక్తిత్వం గల కాబోయే సహధర్మచారిణిగా తెలుసుకోగలిగాను. నా ఉద్యోగానికీ, పెళ్లికి లంకె పెట్టక, మా వివాహానికి గ్రీన్ సిగ్నల్ యిచ్చాను.

మా నాన్న గారు లగ్న పత్రిక రాయించి శుభలేఖలు అచ్చువేయించేసారు. నా అభిమాన రచయిత, కొత్త స్నేహితుడు అయిన పాండురంగంకి శుభలేఖ యివ్వడానికి బయలుదేరి వెళ్లాను. సాయంకాలం ఏడు గంటల సమయమది. బిర్లా మందిరం లైటుమైకులోంచి అన్నమాచార్య కీర్తనలు శ్రావ్యంగా వినిపిస్తున్నాయి. ఎంతో ఉత్సాహంగా ఆదర్శనగర్‌లో ఆటోదిగి నాలుగడుగులు నడిచాను. గేటు తెరచి లోనికి వెళ్లి క్రింది వాటా తలుపు బయట ఉన్న కాలింగ్ బెల్ నొక్కాను. పాండురంగం కూతురు నీరజ వచ్చి తలుపు తీసింది.

"నాన్నగారు యింట్లో ఉన్నారా పాపా?"

"ఉన్నారంకుల్ కూర్చోండి! నాన్నగారూ!..."అంటూ తండ్రిని పిలవడానికి లోపలికి వెళ్లింది పదేళ్ల నీరజ.

"హల్లో ప్రసాద్! యిదేనా రావడం? పెళ్లి కుదిరాక మా యింటికి బొత్తిగ రావడం మానేశావ్. వస్తే మాతో పాటు ప్రభగార్ని కూడా చూడవచ్చు కదా!" అంటూ హాస్యధోరణిలో పలకరించాడు పాండురంగం.

'ప్రసాద్' నాపేరేలెండి. నా ప్రక్కనే సోఫాలో కూర్చుని నేనిచ్చిన శుభలేఖ చదువుకున్నాడు పాండురంగం.

రుక్మిణి కాఫీ కప్పులతో వచ్చి, మా యిద్దరికీ చెరో కప్పు యిచ్చింది. 'రుక్కూ! మన ప్రసాద్ శుభలేఖ ఇచ్చాడు..." అని తన చేతిలోని శుభలేఖను భార్య రుక్మిణికి అందించాడు పాండురంగం.

"చాలా సంతోషం తమ్ముడు గారూ! మీ పెళ్లికి మే మందరం తప్పకుండా వస్తాం"- అంది సంతోషంగా. 'నా కోరికా అదేనండీ! మీకు ఎన్ని పనులు వున్నా మా పెళ్లికి మీ కుటుంబం అంతా తప్పకుండా రావాలి' అంటూ ఉత్సాహంగా ఆహ్వానించాను. మరి కాసేపు కూర్చుని కాఫీ త్రాగిన తరువాత పాండురంగం వద్ద సెలవు తీసుకుని మేడమీదికి వెళ్లాను.

మరో నాలుగు రోజులకి నాకూ, ప్రభకి పెళ్లి. పెళ్లి కూతురు కాస్త సిగ్గుపడి నా యెదుట పడలేదు. శాంతాదేవి అత్తతో నాలుగు మాటలు మాట్లాడేసి వెళ్లిపోడానికి లేస్తూ "అత్తా! ఒక్కసారి ప్రభని చూడొచ్చా?" అని అడిగాను బిడియపడ్తూనే.

'పిలుస్తావుండు బాబూ!' అని అత్త లోపలికి వెళ్లి ప్రభని నా దగ్గరకు పంపించింది. ప్రభ గడపకి లోపలి వైపు నిలబడి కాలిమునివేళ్లతో నేలని రాస్తూ, 'పిలిచారట...' అంది పలకరింపుగా!

"ప్రభా! తలెత్తి నన్ను చూడవూ!" అన్నాను చిలిపిగా. నాట్ నౌ డార్లింగ్!


హాస్య నవలిక

ఆషాఢ పట్టీ

అతిత్వరలో ప్రారంభం!

# విద్యార్థులలో అశాంతి ఎందుకు?

## విద్యావ్యవస్థలో అవకతవకలు

ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థికి తన లక్ష్యానికి తగిన విద్యావకాశాలు లభించకపోవటం అశాంతికి ప్రధాన కారణంగా పేర్కొనవచ్చు. ఎంట్రెన్సుల పేరుతో ప్రశ్నాపత్రాలను అక్రమంగా ఆర్జించి ఆయా కోచింగ్ సెంటర్లు అధిక మొత్తాలను డబ్బున్న విద్యార్థుల దగ్గరి నుండి వసూలు చేసి పరీక్షల్లో వారికి తోడ్పడటంతో కష్టపడి చదివిన విద్యార్థికి ఆత్మస్థైర్యం నశించి అశాంతిచోటు



చేసుకొంటోంది. ఇలాంటి అవకతవకలను అరికట్టి విద్యావ్యవస్థను సరిదిద్దిన నాడే విద్యార్థుల్లో అశాంతి రూపుమాసిపోగలదు.

-ఎ. శ్రీధరాచార్యజోషి
(అయిజ)

## సీటు రాకపోవటం....

ప్రభుత్వ కళాశాలల్లో తాము కోరుకున్న కోర్సులో సీటు లభించకపోవటం విద్యార్థులలో అశాంతికి ఒక కారణంగా చెప్పచ్చు. అందుకై ప్రభుత్వం విద్యార్థులు కోరుకున్న కోర్సులలో అవకాశాలు కల్పించినట్లయితే యువతరం విజ్ఞానవంతులు కాగలరు.

ఈనాడు స్వార్థ రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాలకోసం విద్యార్థులను వినియోగించుకుంటూ వారిలో అశాంతికి కారణమవుతున్నారు. విద్యార్థులపై రాజకీయాల ప్రభావం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసి వుంది. వీటన్నిటికి దూరంగా వుంటూ యువతరం కలసి కట్టుగా వుంటే విజ్ఞానాభి వృద్ధి సాధ్యమై అశాంతి దూరం కాగలదు.


-ప్రతాప వెంకట సుబ్బారాయుడు
(హైదరాబాద్)

## లంచం అవినీతి

జోడుగుర్రాల మీద స్వారీ చేయడం ఎంత కష్టమో ...లంచం-అవినీతి పెరిగిపోయిన ఈ రోజుల్లో విద్యార్థులు డొనేషన్లు కట్టడం కూడా అంత కష్టమే! విద్యార్థులు ఎంత కష్టపడిచదివినా ఆ చదువుకు తగినంతగా ప్రభుత్వం నుంచి గుర్తింపు రాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రమైన అశాంతికి లోనవుతున్నారనటంలో సందేహం లేదు.

-సి హెచ్. నాగేశ్వరరావు
(సికింద్రాబాద్)

## ముఠారాజకీయాలు



ఈనాటి విద్యారంగంలో చోటుచేసుకున్న కులతత్వాలు, ముఠారాజకీయాలు విద్యార్థుల్లో అశాంతికి ఒక కారణంకాగా, క్వశ్చన్ పేపర్ అవుట్ అయిందన్న మిషతో పరీక్షల్ని రద్దుచేసి తెలివైన విద్యార్థుల జీవితాల్తో చెలగాటమాడటం మరో కారణంగా చెప్పకోవచ్చు.

చదువు మనిషిని ముందుకు నడిపించాలేగాని ఆ చదువు విద్యార్థులపాలిట శాపంగా పరిణమించి వారి భవిష్యత్తును నాశనంచేయకూడదు.

విద్యావ్యవస్థ పటిష్ఠవంతమైననాడే విద్యార్థుల్లో అశాంతి దూరమవుతుంది.

-టి.యన్. కృష్ణమోహన్ (అనకాపల్లి)

## మంచిముసుగు

అంది వచ్చేస్తూ పోయిగా. "పాండురంగం గారికి శుభలేఖ యివ్వడానికి వచ్చాను. అలాగే రాణిగారిని ఓసారి చూచి వెళ్దామని యిలా వస్తే...." నా మాటని మధ్యలోనే అడ్డుకుని, "దాంక్యూ వెరీమచ్!" అనేసి, నావైపు ఓ చిలిపి చూపు విసిరేసి, లోపలికి వెళ్లిపోయింది ప్రభ. ఈ నాల్రోజులూ యిక మాట్లాడుకునే అవకాశం లేదని తెలుసుకుని... అత్తకి చెప్పి, యింటికి బయలుదేరాను.

మేడమెట్లు మెల్లగా దిగుతున్న నాకు పాండురంగం, అతని భార్య రుక్మిణి మాటలు వినిపించాయి.

'ఏమండీ! మీరు తప్పకుండా నాతో రావాలి.'

"రానని ఎన్నిసార్లు చెప్పాలి నీకు? ఆ....."

"అది కాదండీ! చిల్డ్రన్స్ పేరెంట్సు... ముఖ్యంగా ఫాదర్ వచ్చి సంతకం చేయాలిట... అందుకు మీరు..."

'రానూ....రానూ...రానూ. అయినా పిల్లాడితల్లివి నువ్వున్నావుగా! ఆ సంతకమేదో నువ్వే చేసేయ్!'

"అలా ఒప్పకోరుట.... పిల్లాడి తండ్రి సంతకం చేయాలన్నారు. పైగా ఆరోజు అందరు పిల్లల తల్లిదండ్రులూ వస్తారు ప్లీజ్! నా మాట విని ఈ ఒక్కసారి పిల్లాడి స్కూలుకి రండీ..." ఆమె గొంతులో అభ్యర్థన దీనంగా భర్తని యాచిస్తోంది.

"పళ్లు రాలగొడతా! ఆట్టేవాగక పిల్లాడితో స్కూలుకి నువ్వే వెళ్లు. పరీక్షరాయించి, ఆ సంతకమేదో నువ్వే పెట్టేసెయ్. వేలెడు వెధవ...వాడి యూ.కె.జి. ఎంట్రన్స్ పరీక్షకు నేను రావడం అసంభవం. నా ఫ్రెండ్సు అంతా కలిసి అదే రోజున పిక్నిక్ వెళ్లాలని నెలరోజుల క్రితం నిర్ణయించుకోవడమైంది. ఇప్పుడా వెధవ కోసం నా ఫ్రెండ్సుతో నేను పిక్నిక్ ప్రోగ్రాం మానుకోవాలా?"

"అది కాదండీ...! మనకు ఉన్నది ఒకే ఒక మగపిల్లాడు. ఇప్పుడా స్కూల్లో చేర్పిస్తే మళ్లీ పది సంవత్సరాల వరకు స్కూలు మార్చే ప్రసక్తి వుండదు.... అదీ గాక..."

"నోర్ముయ్! నాకు రావడానికి కుదరదని ఒకసారి చెప్తే అర్థం చేసుకోవేం?!" పాండురంగం మూర్ఖపువాదన. భార్య, బిడ్డలకు అతను యిచ్చే విలువ ఎలా వుంటుందో విన్న నేను, మరి వినిభరించే మంచితనం...సహనం లేక ముందుకు సాగిపోయాను. అతని అదర్శాల అడుగున, కథనంలా మిగిలిపోయిన అతని కుటుంబసభ్యుల దీనమొహాలు అముద్రిత కథల్లా కదలాడసాగాయి నా కనుల ముందు.